తిరుమల తరహాలో తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

4

▸▸ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి



వాహన సేవలో బుక్లెట్ ను ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక



తిరుపతి నెల్లూరు



మంగళవారం 31 అక్టోబర్ 2023 పేజీలు : 6


# నెల్లూరును అభివృద్ధి చేసింది నేనే



- ▸▸ వైసీపీ నేతలు రెచ్చగొడితే .. ఎవరూ భయపడరు
- ▸▸ కావాలనే వైసీపీ నేతలు రెచ్చగొడుతున్నారు
- ▸▸ వారు రెచ్చగొడితే.. నేను డిబెట్‌లకు రావాలా...
- ▸▸ మాజీ మంత్రి పొంగూరు నారాయణ



2

నెల్లూరు అభివృద్ధి చేసింది నేనేనని వైకాపా నేతలు చిల్లర రాజకీయాలు చేసి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ నేను డిబేట్లకు రావాలని పిలవడం హాస్య పదమని డిబేట్లకు రావాల్సిన అవసరం లేదని మాజీ మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరు నగర అభివృద్ధిపై చర్చకు రావాలని వైసీపీ నేతలు కావాలనే రెచ్చగొట్టేలా వ్యవ హరిస్తున్నారని మాజీ మంత్రి. నారాయణ ఆరోపించారు. వైసీపీ నేతలు రెచ్చగొట్టినంత మాత్రాన తాము రెచ్చిపోయి డిబేట్లకు రాలేమని మాజీ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరు నగరం 6వ డివిజన్లోని సోన్ హౌస్పేట తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి, టీడీపీ నియోజక వర్గ ఇన్చార్జి పొంగూరు నారాయణ స్థానిక నేతలతో కలిసి పర్యటించారు.

నెల్లూరు బ్యూరో ప్రతినిధి (ప్రజా ప్రశ్న)

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి... కళ్లు తెరిపించండి

2

- ▸▸ నిజాన్ని గెలిపిద్దాం... ▸▸ సైకో జగన్ జైలుకు పోవడం ఖాయం
- ▸▸ చంద్రన్న సీఎం అవడం తథ్యం ▸▸ మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



రాష్ట్రంలో సైకో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం న్యాయ స్థానం కళ్లకు గంతలు కట్టి వాస్తవాలను చంపేస్తున్నా రని మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ,నియోజకవర్గ పరిశీలకులు పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు.చంద్రబాబు పై జగన్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను విడనాడాలని వారు కోరారు. ఎప్పటికైనా నిజమే గెలుస్తుందన్నారు. స్కిల్ కేసులో అంతిమంగా నిజమే గెలుస్తుందని వారు అన్నారు.

గూడూరు ప్రతినిధి (ప్రజా ప్రశ్న )

## ప్రకృతి వ్యవసాయ రైతులు పశుగ్రాసం, కూరగాయల సరఫరాకు ముందుకు రావాలి

2

▸▸ టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి ▸▸ మన భవిష్యత్ కోసం, భక్తుల కోసం సహకారం అందిద్దాం ▸▸ జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణ రెడ్డి



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీ ఈవో ధర్మారెడ్డి, కలెక్టర్ వెంకటరమణారెడ్డి

ప్రజాప్రశ్న
మంగళవారం 31 అక్టోబర్ 2023



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి... కళ్లు తెరిపించండి

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ సైకో పాలన పోవాలి, చంద్రబాబు క్షేమంగా బయటకు రావాలంటూ మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, నియోజకవర్గ పరిశీలకులు పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి పార్టీ శ్రేణుల కలిసి నినాదాలు చేశారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి, అన్యాయంగా జైల్లో పెట్టించిందన్నారు. చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని, ఆయన జైలు నుంచి త్వరగా విడుదల కావాలని కోరారు.కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి నియోజకవర్గ పరిశీలకులు పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.పార్టీ కార్యాలయం నందు నాయకులు కార్యకర్తలతో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ..స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి జరిగిందని జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని రిమాండ్ కు పంపి సైకో ఆనందం పొందుతుంది ప్రభుత్వం.బాబు ని అక్రమంగా రిమాండ్ కు పంపడం వలన ఇప్పుడు భువనేస్వరమ్మ , బ్రాహ్మణి బయటకు వచ్చి తిరుగుతున్నారు.రేపు అధికారంలోకి రాగానే ప్రభుత్వం చేయ బోయే సంక్షేమాల గురించి మహానాడు రోజున మినీ మ్యానిఫెస్టో ని ను విడుదల చేసారు మన నాయకుడు1వ తేది నుండి భవిషత్ కి గ్యారెంటీ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో పర్యటించి ప్రతి గడపకు వెళ్లి ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మన నాయకుడు చేయబోయే అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు వివరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, మండలం పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,పులిమి శ్రీనివాసరావు,వెంకటేశ్వర్లు రెడ్డి,సర్వోత్తమ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,పాదర్తి కోటేశ్వర రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, దువ్వూరు రవీంద్ర రెడ్డి,రాధా రెడ్డి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




మట్లాడుతున్న కేంద్ర మాజీ మంత్రి పనబాకలక్ష్మి

# నెల్లూరును అభివృద్ధి చేసింది నేనే



**నెల్లూరు బ్యూరో ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు అభివృద్ధి చేసింది నేనేనని వైకాపా నేతలు చిల్లర రాజకీయాలు చేసి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ నేను డిబేట్లకు రావాలని పిలవడం హాస్య పదమని డిబేట్లకు రావాల్సిన అవసరం లేదని మాజీ మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరు నగర అభివృద్ధిపై చర్చకు రావాలని వైసీపీ నేతలు కావాలనే రెచ్చగొట్టేలా వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి. నారాయణ ఆరోపించారు. వైసీపీ నేతలు రెచ్చగొట్టినంత మాత్రాన తాము రెచ్చిపోయి డిబేట్లకు రాలేమని మాజీ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరు నగరం 6వ డివిజన్లోని సోన్ హాస్పేట తదితర ప్రాంతాల్లో మాజీ మంత్రి, టీడీపీ నియోజక వర్గ ఇన్చార్జి పొంగూరు నారాయణ స్థానిక నేతలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నారాయణ డివిజన్లోని షాపులు, ఇంటింటికీ తిరిగి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ... 2024లో టీడీపీ గెలుపుకు సహకరించాలని కోరారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. ఏ డివిజన్లో పర్యటించినా ప్రజల నుంచి అనూహ్యస్పందన వస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో రాజకీయం చేస్తోందని ఆరోపిం చారు. చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. వైసీపీ నేతలు కావాలని డిబేట్కు రండి అంటూ.ఛాలెంజ్లు విసురుతున్నారని మండి పడ్డారు. వారు డిబేట్లకు పిలి చినంత మాత్రానా రావాలసిన అవసరం తనకు లేదని స్పష్టం చేశారు. తాను చేసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంటే ఇంకా డిబేట్లకు రావడం ఏంటని ప్రశ్నించారు. నెల్లూరును తాను ఎంతలా అభివృద్ధి చేశానో నియోజ కవర్గ ప్రజలకు తెలుసని మాజీ మంత్రి నారాయణ అన్నారు.

# కరువును ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ప్రకటించాలి

- స్పందనలో బిజెపి నేత మిడతల రమేష్ విజ్ఞప్తి



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కరువును ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ప్రకటించాలని బిజెపి నమామీగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ నెల్లూరు జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ కు స్పందన కార్యక్రమంలో విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 54% వర్షపాతం తక్కువగా నమోదయిందన్నారు. రాష్ట్రంలో 679 మండలాలకు గాను 340 మండలాలలో కరువు పరిస్థితులు నెలకొని ఉన్నాయని రాష్ట్రంలో ప్రధాన జలాశయాలు శ్రీశైలం నాగార్జునసాగర్ సోమశిల కండలేరు లలో నీటి నిల్వలు అడుగంటి ఉన్నాయి రాష్ట్రంలో 40 మండలాలలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొని ఉన్నాయి. వర్షా బావ పరిస్థితుల మూలంగా భూగర్భ జలాలు అడుగంటుతూ ఉన్నాయని నెల్లూరు జిల్లా అధికారులు రైతులను పంటలు వేసుకోవద్దని ఇప్పటికే ప్రకటించారు. ఆరుతడి పంటలైన పెసరా మినుము సజ్జ జొన్న వేరుశనగ పంటలు సాగు చేయమని అధికారులు చెబుతున్నరు. అయితే ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రైతాంగానికి ఏ విధంగా నీరు అందిస్తారో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పంట కాలువలలో పూడిక తీయక గుర్రపు డెక్క తొలగించనందున గత సీజన్లో సుమారు పది టీఎంసీల నీరు వృధా అయింది. కరువు నివారణ చర్యలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణ స్పందించి కరువు మండలాలను అధ్యయనం చేసి రైతాంగానికి ప్రత్యామ్నాయ మార్గాలు వెంటనే తెలియజేయాలని రమేష్ కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజేంద్రప్రసాద్ కంచర్ల నారాయణ యాదవ్, ఉడత ప్రభాకర్ యాదవ్, బేరి నారాయణరావు, కాలంగి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ రైతులు పశుగ్రాసం, కూరగాయల సరఫరాకు ముందుకు రావాలి

**తిరుపతి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** టీటీడీ గోశాలలకు అవసరమైన పశు గ్రాసం, భక్తులకు అన్నప్రసాద వితరణకు అవసరమైన కూరగాయలను సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించి టీటీడీకి సరఫరా చేసేందుకు రైతులు ముందుకు రావాలని టీటీడీ ఈఓ ఎ.వి ధర్మారెడ్డి కోరారు. తిరుపతిలోని శ్వేత భవనంలో సోమవారం టీటీడీ ఈఓ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రైతు సాధికార సంస్థ అధికారులతో, ప్రకృతి వ్యవసాయ రైతులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ హైబ్రిడ్ నేపియర్ పశుగ్రాసం, కూరగాయలను టీటీడీకి సరఫరా చేసేందుకు సేంద్రియ రైతులతో బై బ్యాక్ ఒప్పందం చేసుకుంటామన్నారు. టీటీడీ నిర్వహిస్తున్న తిరుపతి, పలమనేరు, నెరబైలు వద్ద గల కమలయ్యగారిపల్లి గోశాలలకు రోజుకు 30 టన్నుల పశుగ్రాసం అవసరమవుతుందన్నారు. ఈ పశుగ్రాసాన్ని సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించాలని, టన్నుకు రూ. 2 వేలకు పైగా ధర చెల్లిస్తామని తెలిపారు. రసాయన ఎరువులు వాడకుండా ఘన జీవామృతం, ద్రవ జీవామృతం ద్వారా పండించాలన్నారు. సంవత్సరం పొడవునా పశుగ్రాసాన్ని, కూరగాయలను టీటీడీకి సరఫరా చేసేలా పలువురు రైతులతో ఒప్పందం చేసుకుంటామన్నారు. రైతుల పొలాల వద్దకే వెళ్లి సేకరిస్తామని, రవాణా ఖర్చులు కూడా టీటీడీనే భరిస్తుందని చెప్పారు. అటు పశుగ్రాసం, ఇటు కూరగాయల కోసం రైతులతో ఒప్పందాలు చేసుకోవడం ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం సమకూరుతుందన్నారు. అంతేగాక ఈ రైతులతో సమావేశాలు, విధివిధానాల రూపకల్పన జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. పర్యావరణ సమతుల్యం దెబ్బతినకుండా ఉండేందుకు ఆంధ్రప్రదేశ్ లోని పలు గోశాలలను మోడల్ గోశాలలుగా తీర్చిదిద్దేందుకు టీటీడీ కృషి చేస్తోందని ఈవో వివరించారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల కొనుగోలు చేసేందుకు కొనుగోలుదారులు తక్కువగా ఉన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో టీటీడీ ముందుకు రావడం సంతోషకరమన్నారు. సేంద్రియ వ్యవసాయ పంటల వల్ల మన భవిష్యత్తుకే కాకుండా రాబోయే తరాల వారికి కూడా మంచి చేసిన వారమవుతామని, భక్తులకు ఆరోగ్యకరమైన, శ్రేష్టకరమైన భోజనాన్ని అందించినవారమవుతామని చెప్పారు. ఒకసారి టీటీడీతో ఒప్పందం కుదుర్చుకుంటే పశుగ్రాసాన్ని, కూరగాయలను నిరంతరాయంగా అందించాల్సి ఉంటుందన్నారు. తద్వారా రైతు కుటుంబాలకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని వివరించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ల ద్వారా ఈ విషయానికి సంబంధించి త్వరలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ విధానం విజయవంతమైతే దేశంలోనే ఇదొక గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని తెలియజేశారు. గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ రెడ్డి మాట్లాడుతూ టీటీడీ గోశాలల ఆధ్వర్యంలో రైతుల కోసం చేస్తున్న సమగ్ర ప్రణాళికను వివరించారు. ఈ సమావేశంలో టీటీడీ జెఈఓ సదా భార్గవి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ ప్రసాద్ రావు, ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్లు షణ్ముగం, వాసు, తిరుపతి జిల్లాలోని చుట్టుపక్కల మండలాల నుంచి విచ్చేసిన రైతులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న మంగళవారం 31 అక్టోబర్ 2023



మాచవరంలో దళితులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు ముకుందా ,వెంకటేశ్వర్లు

# మాచవరం దళితుల భూములకు పట్టాలు ఇవ్వాలి

- సీపీఎం నాయకులు ముకుందా డిమాండ్

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలం మాచవరం గ్రామంలో దళితులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు శివకవి ముకుంద డిమాండ్ చేశారు. సోమవారం ఓజిలి మండలం మాచవరం గ్రామం దళితవాడలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ మాచవరంలో దళితులకు సాగు చేస్తున్న భూమి సర్వే నెంబర్ 207. 226 లో దళితులకు పట్టాలు ఇవ్వాలని దళితులు అందరూ ఐక్యంతో పోరాడి పట్టాలు సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు చాపల. వెంకటేశ్వర్లు, తదితర సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## మా భూమిని ఆక్రమించాడు న్యాయం చేయండి సార్

- సూళ్ళూరు పేట. ఆర్డీఓ కు వినతిపత్రం అందజేసిన తలారి నాగరాజు



సూళ్లూరుపేట ఆర్డీవో కు అర్జీ అందజేస్తున్న తలారి నాగరాజు

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మా భూమిని చిల్లమాను చేను గ్రామానికి చెందిన పారిచర్ల సాయిరాం అక్రమించదయ్యా అంటూ మండలం లోని చిల్ల మానుచెను గ్రామానికి చెందిన తలారి.నాగరాజు అనే యువకుడు సోమవారం ఆర్డీఓ ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాఘవరెడ్డి పాలెం గ్రామంలో ని సర్వే నంబర్ 83-4%ఎ% లో 1.40 ఎకరాల భూమిని ప్రభుత్వం తన తల్లి తలారి రమణమ్మ కు ఇచ్చిందన్నారు.అయితే తన తల్లి అన్నదమ్ముడు అయిన వ్యక్తి పట్టా ,పాసుబుక్ లు తన తల్లికి ఇవ్వకుండా అతని వద్దే ఉంచుకుని భూమి అక్రమంగా అక్రమించాడని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఆర్డీఓ మాట్లాడుతూ విచారించి న్యాయం చేస్తామని తెలిపారు.

# టీడీపీ, జనసేన పొత్తుతో అధికారపార్టీకి చెమటలు

- టీడీపీ జనసేన పొత్తు ను అడ్డుకునేందుకు వైసీపీ చేయని కుట్ర లేదు
- చివరి నిమిషం వరకు ప్రయత్నించి చతికిల పడిన అధికార పార్టీ
- సమన్వయం, వ్యూహాత్మక పని తీరుతో అద్భుత ఫలితాలు సృష్టించాలి
- బీద రవిచంద్ర యాదవ్ ,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్

**తిరుపతి బ్యూరో ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఉమ్మడి జిల్లా తెలుగుదేశం, జనసేన పార్టీల సమన్వయ కమిటీ సమావేశానికి ఇరు పార్టీల ముఖ్య నేతలు ఉమ్మడి చిత్తూరు జిల్లా సమన్వయకర్తలు టీడీపీ తరపున బీద రవిచంద్ర, జనసేన పార్టీ తరపున చిత్తూరు జిల్లా బొలిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లడుతూ దూరదృష్టి గల నాయకుడైన చంద్రబాబునాయుడు ఒక్కడే విభజనానంతర రాష్ట్రాన్ని గట్టెక్కించగలడని పవన్ కళ్యాణ్ భావించి 2014 ఎన్నికల పోటీకి దూరమై టీడీపీకి మద్ధతిచ్చారని ఆయన పేర్కొన్నారు. గడచిన నాలుగేళ్లుగా వైసీపీ ప్రభుత్వ దుర్మార్గాలు, దుశ్చర్యలు, దోపిడీ చూశాక ప్రజల ఆలోచనల్లో మార్పు వచ్చిందని, టీడీపీ జనసేన ప్రజల్లోకి రావాల్సిన పరిస్థితి ఉత్పన్నమైందన్నారు. చీకటి పొత్తులు, దత్తపుత్రుడు అంటూ వైసీపీ నేతలు విమర్శించినా, కుల ప్రస్తావనలతో వేధించినా ఖాతరు చేయకుండా పవన్ కల్యాణ్ ముందడుగు వేయడాన్ని అందరం స్వాగతించాలని పిలుపునిచ్చారు. జనసేన-తెలుగుదేశం పొత్తు కలలో కూడా కుదరకూడదని వైసీపీ కోరుకుందని, పొత్తు ను అడ్డుకునేందుకు వైసీపీ పన్నాల్సిన కుట్రలు, చేయాల్సిన దుష్ప్రచారమంతా చేసిందన్నారు. పవన్ కల్యాణ్ స్థిరమైన నిర్ణయంతో రాష్ట్రాన్ని కాపాడాలి... ప్రజలకు అండగా నిలవాలి.. జగన్ ను గద్దె దింపాలి అన్న ధృఢచిత్తంతో గొప్ప నిర్ణయం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో మొట్టమొదటి సారి జైలుగోడల మధ్యన రాష్ట్ర ముఖ్యమంత్రిని గద్దె దించాలనే నిర్ణయాన్ని చంద్రబాబు సాక్షిగా పవన్ కల్యాణ్ ప్రకటించారని అనేక సందర్భాల్లో పవన్ కల్యాణ్ ను ప్రభుత్వం ఇబ్బంది పెట్టినా, ఆయన వెనక్కు తగ్గలేదు. అలాంటి క్లిష్టమైన పరిస్థితులు ఎదురైన ప్రతిసారి చంద్రబాబు ఆయన కు అండగా నిలిచారని అన్నారు. అలానే చంద్రబాబుని, టీడీపీ నేతల్ని ప్రభుత్వం ఇబ్బంది పెట్టినప్పుడు, తప్పుడు కేసులతో వేధించినప్పుడు పవన్ కల్యాణ్ సైతం అండగా నిలిచారని పేర్కొన్నారు. చంద్రబాబుని అన్యాయంగా అరెస్ట్ చేశారని తెలిసి, ఆయన్ని చూడటానికి వస్తున్న పవన్ కల్యాణ్ ను వైసీపీప్రభుత్వం రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పథకాలు రద్దుచేసిన జగన్, తాను వారి బిడ్డనంటూ, తన వల్లే వారి అభివృద్ధి సాధ్యమవుతుందని కల్లిబొల్లి మాటలు చెబుతున్నాడని, తాను దైవాంశసంభూతుడిని అన్నట్టు ప్రజల్ని నమ్మించి, మరలా ఎన్నికల్లో గెలవడానికి జగన్ కుట్ర రాజకీయాలు చేస్తున్నాడు. ఇవన్నీ గమనించి, రెండుపార్టీలు ఒకే అజెండాతో, ఉమ్మడి లక్ష్య సాధనకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రజలకోసం..రాష్ట్రంకోసం ఎలా ముందుకెళ్లాలి.. జగన్ రెడ్డి ని ఎలా రాష్ట్రం నుంచి సాగనంపాలనే అంశాలపై ఉమ్మడి పార్టీ నేతలు లోతుగా విశ్లేషించి, ఒక ప్రణాళికతో పోరాడాలని సూచించారు. ఓటర్ల జాబితా పరిశీలన, దొంగఓట్లను నియంత్రించడం.. అధికారపార్టీ వేధింపులు వంటి వాటిపై జనసేన-టీడీపీలు సమన్వయంతో పని చేయాలని విజ్ఞప్తిచేస్తున్నానని ఆయన తెలియజేశారు.

# గూడూరులో నెలకొన్న ప్రధానసమస్యలను పరిష్కరించండి

- గూడూరు ఆర్డిఓ.కు వినతి పత్రం అందజేసిన
- తెలుగుదేశం, సిపిఐ పార్టీ నాయకులు



గూడూరు ఆర్డిఓ కిరణ్ కుమార్ కు వినతిపత్రం అందజేస్తున్న తెలుగుదేశం, సిపిఐ నాయకులు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** గూడూరు పట్టణంలో నెలకొని ఉన్న పలు ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ కి తెలుగుదేశం, సిపిఐ పార్టీల నాయకులు కలిసి సోమవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆయనకువినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం , సిపిఐ పార్టీల నాయకులు మాట్లాడుతూ గూడూరు పట్టణంలో టిడ్కో ఇళ్ళలో నివాసం ఉంటున్న వారు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని , శానిటేషన్, లైటింగ్ కూడా సరిగా లేవని కనుక వెంటనే అక్కడ నివాసం ఉన్నవారికి తాగునీరు, శానిటేషన్, లైటింగ్ సదుపాయాలు మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. గూడూరు పాత బస్టాండ్ కు గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారని , ప్రయాణీకులు అర్జెంటుగా టాయిలెట్ వెళ్లాలంటే మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే అక్కడ ఉన్న మరుగుదొడ్లను రీ ఓపెన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇటీవల గూడూరు పట్టణంలో గ్యాస్ పైప్ లైన్ కొరకు రోడ్లు ధ్వంసం చేస్తున్నారని, మున్సిపల్ ఏ .ఈ . లు కానీ ఫిట్టర్లు కానీ దగ్గర లేకుండానే ఏజిపి కంపెనీ వారు రోడ్లు ఇస్తారీతిన పగలకొడుతున్నందున మంచినీటి పైపులైన్లు పగిలి కొళాయిలలో మురికి నీరు ప్రవహిస్తూ ఉన్నాయని, ఈ కలుషితం నీరు వలన ప్రజలు పలు అంటు రోగాల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నారని , వెంటనే ఈ రోడ్లన్నీ ప్యాచ్ వర్కు పూర్తి చేయించాలని అన్నారు. ఈ విషయాలన్నీ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ అయిన ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లామని, ఆర్డీఓ కుమార్ ,మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించి ఈ సమస్యలన్నిటిని త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వీటిని పరిష్కరించనట్లయితే ప్రజలతో కలసి ఆందోళన నిర్వహిస్తామని అన్నారు.

## రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జ్ త్వరగా పూర్తి చేయాలి

ఎన్నో సంవత్సరాలుగా అసంపూర్తిగా ఆగిపోయిన రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిని త్వరగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీవోని కోరామని ఆయన ఆర్ అండ్ బి అధికారులు, రైల్వే అధికారులతో మాట్లాడి త్వరగా పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. ఒకటవ, రెండవ పట్టణాలకు నడకదారిన వెళ్లే ప్రజలకు సౌకర్యార్థం నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద అడ్డంగా గోడ నిర్మించారని వెంటనే ఆ గోడ తీసి వేయించి పట్టణ ప్రజలు వెళ్లేందుకు మార్గాన్ని ఏర్పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని, చుట్టూ తిరిగి పోవాలంటే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కావున ప్రజల సౌకర్యాలు అడ్డంగా కట్టిన గోడను తొలగించి మార్గం ఏర్పరిచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు, టిడిపి తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, సి.పి.ఐ. పట్టణ కార్యదర్శి ఎస్.కె. కాలేషా, ఏఐటియుసి నాయకులు ఎంబేటి చంద్రయ్య, టిడిపి బిసి సెల్ నాయకులు పిల్లెళ్ళ శ్రీనివాసులు, రావుల శివప్రసాద్ గౌడ్ ,దయాకర్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాప్రశ్న మంగళవారం 31 అక్టోబర్ 2023

# అభివృద్ధి పనులకు సహకారం అందించండి



కలెక్టర్ కి వినతిపత్రం అందజేస్తున్న గూడూరు ఎమ్మెల్యే వరప్రసాదరావు

▶▶ కలెక్టర్ ను కలిసిన గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటరమణారెడ్డి ని సోమవారం మర్యాదపూర్వకంగా గూడూరు శాసనసభ్యులు డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు కలిశారు.గూడూరు నియోజకవర్గంలోని పలు సమస్యల పై ముఖ్యమైన పనులు విషయాలు వారితో చర్చించారు.ముఖ్యంగా గూడూరు నియోజకవర్గంలో కొంచెం రెవెన్యూ పనులు మా కుంటిపడిపోయి ఉన్నాయి.రెవిన్యూ డిపార్ట్మెంట్ కి వచ్చి యాక్టివేట్ చేయవలసిందిగా ముఖ్యంగా మిగిలిన జిల్లాలతో పోలిస్తే అసైన్మెంట్ కమిటీ కింద మన జిల్లాలో మా నియోజకవర్గానికి చాలా తక్కువగా ఉన్నాయి మేము దాదాపు 4,000 మందిని ఐడెంటిఫై చేయడం జరిగిందని వాళ్ళందరూ అర్హత కలిగిన వారున్నారు అని వాళ్ళకి ప్రభుత్వ భూములు ఎవరైతే అనుభవించుకుంటున్నారు, వాళ్ళందరికీ పట్టాలు ఇవ్వడానికి అవకాశాలు ఉన్నాయని, కలెక్టర్ వెంకటరమణారెడ్డి పెద్ద మనసు పెట్టుకుని.సీఎం ఇచ్చేటప్పుడు మనం ఎందుకు ఆఫ్ చేయాలి, మనం ఒక క్రమ పద్ధతి గా రికమెండ్ చేద్దాం అనుభవించుకుంటుంటే వాళ్ళకి ఇచ్చేస్తాము అని సంబంధించి రికమండే చేద్దాం అని చెప్పి వారు కూడా పెద్ద మనసుతో మాట్లాడటం జరిగిందని ఆయన తెలిపారు. కనుక అక్కడ రెవెన్యూ శాఖ డిపార్ట్మెంట్ వాళ్ళు కొంచెం యాక్టివేట్ చేయవలసిందిగా, నేను ఇక మనం చేద్దామని చెప్పి వారు కూడా పెద్ద మనసుతో మాట్లాడటం జరిగింది అని ఆయన అన్నారు.రెండోది ముఖ్యమంత్రి అవకాశం ఇచ్చినప్పుడు కూడా చేసుకోగలిగిన వాళ్ళు చేయించుకున్నారు, చేసుకోలేని వాళ్ళు చాలా ఇబ్బంది పడిపోతున్నారు, దాని కొరకు అని చెప్పి జాయింట్ కలెక్టర్ లెవెల్లో ఒక మీటింగ్ పెట్టించండి, మా దగ్గర మా నియోజకవర్గంలో ఆ రెవెన్యూ సమస్యలన్నీ కూడా మేము మాట్లాడుకుంటాం అని చెప్పి ఎమ్మెల్యే చెప్పడం జరిగిందని తెలిపారు.మూడోది సీజేఎఫ్ఎస్ లాండ్స్ ఆ టైంలో తెలుగుదేశం వాళ్ళు.వాళ్ళ సంతోషాలకి ఇచ్చుకున్నారు ఎవరైతే వైఎస్సార్ అభిమానులు ఉన్నారు అర్హత ఉండి కూడా 20 సంవత్సరాలు అనిపించుకున్నప్పుడు కూడా వారికి ఎవరు కూడా పెట్టాలి, ఇవ్వలేదు అది కూడా మరొకసారి సర్వే చేయించి అర్హత ఉన్నవారికి ఇచేయవల్సింది గా కోరడం జరిగిందని ఆయన అన్నారు.నాలుగోవది ముఖ్యమంత్రి 10,000 ఇల్లుని వాళ్ల వారు సొంత స్థలాల్లో కట్టించుకోవడానికి మంజూరు చేయడం జరిగింది, పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా దురదృష్టవశాత్తు రెవెన్యూ వారు వారికి పొజిషన్ సర్టిఫికేట్ ఇవ్వలేదు, దాని వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడిపోతున్నారు, డిపార్ట్మెంట్ ఏమో పై సర్టిఫికెట్ తెచ్చుకోవాలి అని చెప్పి వాళ్ళు కోరుతున్నారు అని చెప్పి ఎమ్మెల్యే చెప్పడం జరిగిందని తెలిపారు.ఐదోవది సర్వే అయితే ముఖ్యమంత్రి గారు ఆర్డర్ చేసి సర్వే చేయించడం జరిగింది, దురదృష్టవశాత్తు ఆ సర్వేలు ఎవరైతే చేయించుకోలేదో రెవెన్యూ డిపార్ట్మెంట్ కూడా యాక్టివేట్ చేయాల్సిందిగా కోరడం జరిగిందని ఆయన తెలిపారు.మొత్తం మీద ఐదు పనులు రెవెన్యూ వారి పనులు పూర్తిగా స్తంభించిపోయినట్టు ఎమ్మెల్యే ఆయన భావన వారికి వ్యక్తం చేశారు.1 అసైన్మెంట్ కమిటీ.2 సి.జే.ఎఫ్.సి ల్యాండ్స్ .3. చుక్కల భూములు. 4. పేదలందరికీ పథకాలు ఇవ్వండి. 5. ఫ్రీ సర్వే కింద రైతులకు, పేదవాళ్లకు కానీ సమస్యలను దానికి ఒక చర్చి పెట్టించవలసిందిగా ఒక సమావేశం పెట్టించవలసిందిగా కోరడం జరిగింది అని ఆయన తెలిపారు.నక్కల వారి కండ్రిగ ఈ విధంగా చిల్లకూరు మండలంలో దాదాపు 30 సంవత్సరాలుగా భూమి లేని వాళ్ళందరూ దళితుల అనుభవించుకుంటున్నారు, వారికి సొంతగా చేయవలసిందిగా 121 మందికి వారికి అందజేయవలసిందిగా కోరడం జరిగింది, న్యాయం చేస్తామని చెప్పి చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. ముడోవది ముఖ్యంగా ఒక రోడ్డు పత్ర పాలెం నుంచి పునాపువారి పాలెం చాలామంది దాదాపు 15 దళిత వాడలు, ఎస్టీ సెంటర్లు కూడా ఉన్నాయి,, ఈరోజు మీ దగ్గరికి డిస్టిక్ కమిటీ అప్రూవల్ కొరకు వస్తుంది అది మాకు అప్రూవల్ చేయమని కోరడం జరిగింది,, రేపే మీటింగ్లో అప్రూవల్ చేస్తానని కలెక్టర్ చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. అదేవిధంగా మా నియోజకవర్గానికి హై ప్రయారిటీ వర్క్ లో పెట్టడం జరిగింది.పోటి పాలెం రోడ్డు ఒకటి కోరడం జరిగింది, దానితోపాటు బురదగల్లి కొత్త పాలెం గోళ్ళలనాటు నుండి బురదగాలి కొత్తపాలెం నుంచి కరికెడు వరకు వేయాలని అది ఎప్పటినుంచో ప్రతిపాదనలు ఉన్నాయని త్వరగా దానికి ప్రపోజల్ పేటించండి, ప్రజలు చాలా ఇబ్బంది పడిపోతున్నారు అని కోరడం జరిగిందని ఆయన అన్నారు. వాకాడు మండలంలో మన పాలెం దగ్గరనుంచి నవబుపేట వరకు కూడా రోడ్డు వేయించిమని చెప్పి కోరడం జరిగిందని ఆయన అన్నారు.ఈ మూడు ముఖ్యమైన రోడ్ల విషయం మాట్లాడుతూ... తెలుగు గంగా విషయం కూడా కోరడం జరిగిందని తెలిపారు.చిట్టమూరు మండలం కోగిలి వరకు తెలుగు గంగ నీరు వస్తుంది, అక్కడి నుంచి మళ్ల మాకు వెలుగు గాజులపల్లి దగ్గర నుంచి నిడిగుర్తి పాలెం వరకు మాకు తెలుగు గంగ నీరు వచ్చేటట్టు ఏర్పాటు చేయమని చెప్పడం జరిగింది, కూడా వెంటనే తెలుగు గంగ వారికి అలాగే నీటిపారుదల శాఖ వారితో కూడా మాట్లాడి చేస్తామని చెప్పి మాట్లాడటం జరిగిందిపైన తెలిపిన పలు సమస్యలు అన్నిటినీ కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకుని రావడంతో సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కి హామీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.





## స్పందన అర్జీల పరిష్కారంలో అలసత్వం లేకుండా సకాలంలో పరిష్కారం చూపాలి

▶▶ తిరుపతి జిల్లా జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణీత కాల వ్యవధి లోపల ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలకు అర్థవంత%శీ%గా పరిష్కారం చూపాలని జెసి డి కె బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమ%శీ%లో జేసి , డి ఆర్ ఓ పెంచల కిషోర్,ఎస్ డి సి లు లీగల్ సెల్ శ్రీనివాసరావు, ఏ పి ఐ ఐ సి శ్రీనివాసులు, ప్రోటోకాల్ భాస్కర్ నాయుడు తో కలిసి స్పందన గ్రీవెన్స్ అర్జీలను స్వీకరించారు. వీరితో పాటు కలెక్టరేట్ ఎ ఓ జయరాములు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. స్పందన ఆన్లైన్ నమోదుతో రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు . రెవెన్యూ శాఖ - 115,సర్వే -1, పోలీస్ శాఖ -7, ఆర్.డి. ఓ - 16, పంచాయతీ రాజ్ -7, డి.ఆర్.డి.ఏ - 2, ఎస్.హెచ్. ఓ - 1, మునిసిపాలిటీ - 2, పి.డి హౌసింగ్ - 6, పద్మావతి మహిళా కళాశాల - 1, డి.సి. ఓ - 1, ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ - 2, సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ - 2, డి.టి.సి - 1, ఎం.పి.డి. ఓ - 4, డబ్ల్యు.డి.సి.డబ్ల్యు -1, ఎస్.ఆర్. ఓ - 1, ట్రాన్స్పోర్ట్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ - 1, జిల్లా టూరిజం శాఖ - 1, వెరసి మొత్తం 172 వినతులు రావడం జరిగిందని జిల్లా అధికారులు వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాల్సిందిగా స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జెసి ఆదేశించారు.

## తిరుమల తరహాలో తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 10 నుండి 18వరకు జరుగనున్నాయని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి వెల్లడించారు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహాలో వీటిని వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం ఎదుట సోమవారం అమ్మవారి బ్రహ్మోత్సవాల వాహన సేవల బుక్ లెట్ ను భూమన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భూమన మీడియాతో మాట్లాడారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో నవంబరు 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుందన్నారు. నవంబరు 9న లక్షకుంకుమార్చన, అంకురార్పణ నిర్వహిస్తారని వెల్లడించారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా నవంబరు 10న ధ్వజారోహణం, 14న గజ వాహనం, 15న స్వర్ణరథం, గరుడ వాహనం, 17న రథోత్సవం, 18న పంచమితీర్థం, 19న పుష్పయాగం నిర్వహిస్తారని స్పష్టం చేశారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయన్నారు. విశేషమైన పంచమి తీర్థం నాడు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరిస్తారని మండిపడ్డారు. ఇందుకోసం పెద్ద ఎత్తున భద్రతా ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నామని వివరించారు. దాదాపు రూ.9 కోట్ల వ్యయంతో అమ్మవారి పుష్కరిణి ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని... త్వరలో నీటిని నింపి పుష్కరిణి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నారని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి పేర్కొన్నారు. ఈవో ఏవీ ధర్మారెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో నరసింహ కిషోర్,డిప్యూటీ ఈవో గోవిందరాజన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఎఫ్ఎల్సి ప్రక్రియ సజావుగా సాగుతోంది

▶▶ తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**రేణిగుంట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఎన్నికల ప్రక్రియ లో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు పూర్తి స్థాయిలో పకడ్బందీగా తనిఖీ చెయ్యాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తూ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్సి) ప్రక్రియ సజావుగా జరుగుతోందని జిల్లా కలెక్టర్ కే వెంకటరమణారెడ్డి తెలిపారు.సోమవారం రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్ నందు భద్ర పరచబడిన ఓటింగ్ యంత్రాల గోడౌన్లో ఈవీఎంల తనిఖీ ఎఫ్ఎల్సి ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈవిఎం ల తనిఖీ చేసిన వివరాలను సంబంధిత బెల్ ఇంజనీర్లను, ఈవిఎం నోడల్ అధికారిని అడిగి తెలుసుకుని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఈవిఎంల ఎఫ్ఎల్సి ప్రక్రియ పకడ్బందీగా జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు.ఈ వి ఎం గోడౌన్ వద్ద ఎన్నికల కమిషన్ నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలనీ ఆదేశించారు. ఈ వి ఎం గోడౌన్ లోనికి సెల్ ఫోన్ ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, లోనికి వెళ్లేటప్పుడు రిజిస్టర్ లో సంతకం తప్పనిసరి అని,



ఓటింగ్ యంత్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

నిబంధనల మేరకు రిజిస్టర్లు నిర్వహణ, భద్రత సిబ్బంది పర్యవేక్షణ నిరంతరం ఉండాలని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఈవిఎం నోడల్ అధికారి కోదండ రామిరెడ్డి, ఎలక్షన్ డిటి జీవన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి మనోహరాచారి, ఐ.ఎన్.సి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న మంగళవారం 31 అక్టోబర్ 2023

# నేనున్నా... కార్యకర్తలకు అండగా ఉంటా








- మగాళ్లపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తే మహిళలు ముందుంటారు
- బొజ్జల బృందమ్మ..

**శ్రీకాళహస్తి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** కార్యకర్తలకు అండగా నేను ఉంటాను. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నాను. ఇవాళ సీఐ వ్యవహారించిన తీరుకు నిరసనగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేస్తే నా కుమారుడు బొజ్జల సుధీర్ రెడ్డితోపాటు మా కుటుంబ సభ్యులతో సమానమైన టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అట్రాసిటీ కేసులు పెట్టారు. మగాళ్లు లేకపోతే ఆందోళనలు ఆగిపోతాయని అనుకుంటున్నారు. నేనొస్తున్నా. మహిళా ఉద్యమం ఏలా ఉంటుందో రుచి చూపిస్తానంటూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ సవాల్ విసిరారు. శ్రీకాళహస్తి రూరల్ మండలం ఊరందూరు గ్రామంలోని స్వగృహంలో మహిళలతో కలిసి సోమవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామస్థాయి నుంచి పట్టణ వరకు ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై దాడులు, దౌర్జన్యాలు చేయడం, తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేయడం పరిపాటిగా మారిందన్నారు. ఇది వరకు ఎప్పుడూ ఇటువంటి కక్ష పూరిత రాజకీయాలు తాము చూడలేదన్నారు. వైసీపీతో కలిసి పోలీసులు టీడీపీ వారిపై వేదింపులకు పాల్పపడుతూ తమ అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై నిరసన తెలిపితే అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు పెడుతున్నారు. తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేసినందుకు శాంతియుతంగా ఆందోళన చేస్తే స్టేషన్ కు తీసుకెళ్లి ఎనిమిది మందిపై తప్పుడు కేసులు పెట్టారని చెప్పారు. సీఐ అజయ్ కుమార్ విధుల్లో చేరినప్పటి నుంచి ఏదోకరకంగా తమ పార్టీ కార్యకర్తలను బెదిరించడం, దుర్భాషలాడడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. కమ్మకొత్తూరు గ్రామంలో రాత్రి సమయంలో తమ పార్టీ నాయకుడు చెంచయ్య నాయుడు ఇంటికి వెళ్లి హంగామా సృష్టించాడన్నారు. ఈ విషయమై ప్రశ్నిస్తే తన కుమారుడు బొజ్జల సుధీర్ రెడ్డి పట్ల కూడా అమానుషంగా వ్యవహరిస్తే పోలీసు స్టేషన్ వద్ద సీఐ తీరుకు నిరసనగా ఆందోళన చేయడం జరిగిందన్నారు. వారి తప్పులను గట్టిగా నిలదీసినందుకు తన కుమారుడితో సహా 26 మందిపై అట్రాసిటీతోపాటు పలు కేసులు బనాయించారని తెలిపారు. ప్రజల్లో టీడీపీకి పెరుగుతున్న అధరణ చూసి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టించి తద్వారా రౌడీషిట్ తెరడం ద్వారా ఎన్నికల్లో లేకుండా చేయాలని పోలీసులతో కలిసి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మగాళ్లను జైలుకు పంపిస్తే ఎన్నికలు జరిపించడానికి మహిళా లోకం సిద్దంగా ఉందన్నారు. నారా భువనేశ్వరి నేతృత్వంలో మహిళలు ముందుకొస్తే ఆ ఉద్యమం ఏలా ఉంటుందో వైసీపీకి తప్పుడు కేసులు పెడుతున్న పోలీసులకు రుచిచూపిస్తామని స్పష్టం చేశారు. రేపటి నుంచి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కార్యకర్తలకు తానే స్వయంగా అందుబాటులో ఉంటానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాటం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్టుబోర్డు మాజీ సభ్యురాలు తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

---

# ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన రౌడీలు టీడీపీ, జనసేన, బీజేపీ వారే

- ఆధారాలతో వివరించిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి
- మీడియాకు ఆధారాలతో సహా ఫోటోలు విడుదల చేసిన ఎమ్మెల్యే
- వాస్తవాలు తెలుసుకోకుండా లోకేశ్, పవన్ కల్యాణ్ లు బుర్రలేని మాటలు
- దొంగలే దొంగ దొంగ అంటూ మాపై దుష్ప్రచారం
- ఇదే గ్యాంగ్ గతంలో నా కారుపై కూడా దాడి చేసింది
- ఈ దాడిలో మా వాళ్లు ఒక్కరున్నా నేను రాజకీయాల నుంచి తప్పుకుంటా
- నాతో సహా ఎవరు తప్పు చేసినా సీఎం ఉపేక్షించరు

**ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి**

**కావలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** వాస్తవాలు తెలుసుకోకుండా బుర్రలేని మాటలు మాట్లాడొద్దు అంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై కావలి ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మండిపడ్డారు.కావలి పట్టణంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై కొందరు రౌడీలు ఘోరంగా దాడి చేశారు.ఆదే రోజు నేను, వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆర్టీవో ఆఫీసు ఓపెన్ చేసి అదే రూట్లో తిరిగి వెళ్లాము. అప్పుడే ఆ సంఘటన జరిగినట్లుంది.మేం ఏం జరిగిందో చూడండి అని పోలీసులకు అక్కడ దించి వెళ్లాము. దీనిపై బజ్జీల బుజ్జిబాబు లోకేశ్ మా పార్టీ వారంటూ ఆరోపణలు చేయగా, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ ఒక లేఖను విడుదల చేశాడు. వారిష్టానుసానుసారం మా పార్టీపై బురదజల్లేందుకు ప్రయత్నం చేశారు. ఆ రౌడీ మూకలు



ఎటువంటి అకృత్యాలు చేస్తారో కావలి నియోజకవర్గంలో ప్రజలందరికీ తెలుసు. వారు చేసిన అఘాయిత్యాలను బయటపెట్టే సాహసం కూడా ప్రజలుచేయలేకపోతున్నారు. అందుకే వాటిపై స్పందించరు.కేసులు పెట్టరు.ఈ విషయాన్ని గతంలో పోలీసులకు కూడా చెప్పాను. వారిని ఎదిరించినందుకే గతంలో నా కారుపై కూడా దాడి చేశారు. ఆ ముఠా చేసిన అఘాయిత్యాలు టీడీపీకి, జనసేనతో పాటు అందరికీ తెలుసు. టీడీపీ, దాని తోకపార్టీలు చిన్న విషయం జరిగినా వైఎస్సార్సీపీకి అంటగట్టాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఎవడో ఏదో చెప్పాడని ఈ బజ్జీల బుజ్జి లోకేశ్ స్టేట్‌మెట్లు ఇసున్నాడు. బాబూ లోకేశ్...కావలిలో డ్రైవర్ కొట్టిందెవరోకావ లిప్రజలందరికీతెలుసు.నీకు బుర్రలేదుకాబట్టిఏ దంటేఅది మాట్లాడుతున్నావు..వాస్తవాలు తెలుసుకో. వారంతా టీడీపీ, జనసేన, బీజేపీ వాళ్లే.సుధీర్ అనే వ్యక్తి ప్రధాన ముద్దాయి..అతనే గతంలో నా కారుపై కూడా దాడి చేశాడు. టీడీపీ టిక్కెట్ కోసం ప్రయత్నం చేస్తున్న పసుపులేటి సుధాకర్ అనే వ్యక్తి పక్కన నిందితుడు గుర్రంకొండ అరుణ్ కుమార్ ఉన్నాడు. సుధాకర్ అనే వ్యక్తి గతంలో జనసేన తరఫున నాపైనే పోటీ చేశాడు. అతని వద్ద ఇలాంటి గ్యాంగులు చాలా ఉన్నాయి. వారిని హైదరాబాద్‌లో పెట్టి ఏం చేస్తున్నాడో అందరికీ తెలుసు. అదే అరుణ్ కుమార్ అనే వ్యక్తి ఏ పార్టీ సపోర్టర్ అనేది చూసుకో పప్పు లోకేశ్. ఐ సపోర్ట్ బాబు అంటూ నిందితుడు బ్యానర్‌పట్టుకొన్నాడు చూడు. వాళ్లు మద్దతు ఇస్తున్నది నీ తండ్రికే కానీ...వాళ్లు వైఎస్సార్సీపీ వాళ్లు కాదు.పవన్ కళ్యాణ్ నువ్వు కూడా చూసుకో...శివారెడ్డి అనే వాడు నీ పార్టీ కార్యకర్తే. ఎవరు ఎలాంటి వారో...ఎవరు రౌడీషీటర్లను పక్కన పెట్టుకుని తిరుగుతున్నారో గుర్తుపెట్టుకో. ప్రజలంతా ఇవన్నీ గుర్తించాలి. కావాలని వైఎస్సార్సీపీపై బురదజల్లేందుకు వారు చేసే ప్రయత్నాలు గమనించాలి. దొంగలే దొంగ దొంగ అంటూ మా మీద దుష్ప్రచారం చేస్తున్నారు.ఆర్టీసీ కార్మికులను అక్కున చేర్చుకున్నది మా ప్రభుత్వం.ఆర్టీసీ కార్మికులకు ఎవరైనా మంచి చేశారంటే..అది ఒక్క జగన్ మోహన్ రెడ్డి గారే చేశారు. కార్పొరేషన్ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసిన నాయకుడు జగన్.నిందితులంతా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలకు అనుచరులే. వీళ్లంతా కలిసి ఏదో ఒక విధంగా వైఎస్సార్సీపీపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు. భువనేశ్వరి గారు నిజం గెలవాలి అంటుంటే లోకేశ్ మాత్రం నిజాలను దాచే ప్రయత్నం చేస్తున్నాడు. నిజాల్ని దాచి వాటిని మామీద రుద్దాలంటే కుదరదు. గుర్రంకొండ సుధీర్‌పై నాలుగు రాష్ట్రాల్లో వందల కేసులున్నాయి. వీళ్లమీద ఎన్నెన్ని కేసులున్నాయోవాటన్నిటినీబయటకు తీస్తాం.వీళ్లేకాదుఇంకారెండు మూడుగ్యాంగులున్నాయి..వీళ్లంతా ఒక గ్రూపు. కావలి ప్రజలు ప్రశాంతంగా ఉండటమే నా లక్ష్యం..నేను దేనికీ భయపడే వాడిని కాదు. డ్రైవర్‌పై జరిగిన అఘాయిత్యం మొత్తం ఈ ముఠా పనే. కావలిలో ఎవరన్నా మాట్లాడితే వారిని కొట్టడం, కొంత మంది పోలీసుల చనువుతో వీళ్ల ఆగడాలు సాగుతున్నాయి. ఆ గ్యాంగులో మా పార్టీ వాడు ఒకడున్నా నేను రాజీనామా చేస్తా.ఈ గ్యాంగుల్లో నావైపు నుంచి ఒకడున్నా కూడా నేను నా పదవికి రాజీనామా చేస్తాను. ఆరోపించిన లోకేశ్ రాజీనామా చేస్తాడా అతని దగ్గర రాజీనామా చేయడానికి కూడా ఏమీ లేదులే. సున్నా సున్నా కలిస్తే పెద్ద సున్నా తప్ప ఏమీ లేదులే నీదగ్గర. నీ బాబు నీకేదో జాతీయ హోదా ఒకటి ఇచ్చాడు.దానికి తగ్గట్లుగా మాట్లాడితే కొంచెమన్నా బాగుంటుంది. టీడీపీ హయాంలో వనజాక్షిని కొట్టిన దానికంటే ఘోరాలు మా ప్రభుత్వంలో ఏం జరిగాయి.ఆనాడు మీరు చింతమనేనికి మద్దతు పలికారు. జగనన్న ప్రభుత్వంతో నేనైనా సరే తప్పు చేస్తే మా నాయకుడు సహించడు. మీ తండ్రి వ్యవస్థలను ఎలా మేనేజ్ చేశాడో, స్టేలు తెచ్చుకుని ఎలా బతికాడో దేశమంతా తెలుసు. నీ బాబు అనేక వందల స్కాంలు చేస్తే.నువ్వొచ్చిఅంతకువి ంచి చేశావు.టీడీపీనేతలకుచెప్తున్నా. రాజకీయంచే యండి..తప్పులేదు..లేనిపోని అబద్ధాలు చెప్తే ప్రజల్లో ఇంకా చులకనైపోతారు .మంచిని మంచి అని చెప్పండి.చెడును చెడుగా చెప్పండి. మీరు తప్పు చేసి మాపై వేస్తే ప్రజలు అమాయకులు కాదు.మీరు చేసిన అఘాయిత్యాలకే ప్రజలు మీకు మంచి సర్టిఫికెట్ ఇచ్చి పక్కన కూర్చోబెట్టారు. లోకేశ్.ఏదైనా ఉంటే.ప్రిపేర్ అయ్యి నిజమా కాదా తెలుసుకుని మాట్లాడాలి. కావలి నియోజకవర్గంలో రౌడీయిజాన్ని సహించేది లేదు. ఎవరైనా ఇలాంటి వారు నావైపు ఉన్నారని మీరు ప్రూవ్ చేస్తే నేను రాజకీయాల్లోంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు

ప్రజాప్రశ్న మంగళవారం 31 అక్టోబర్ 2023



# ఖాదీ ఫెస్ట్ 2023ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి
- రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు అండగా ఉంటోంది
- తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ శిరీష

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర స్థాయి ఖాదీ ఫెస్ట్ 2023 ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ, మన రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు అండగా ఉంటోందనీ జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి, నగర పాలక సంస్థ మేయర్ శిరీష సంయుక్తంగా అన్నారు. సోమవారంస్థానిక తిరుపతి నగర కేంద్రంలోని ఎస్ ఆర్ కన్వెన్షన్ సెంటర్లో చేనేత ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాల కల్పన కొరకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల మండలి, మంగళగిరి మరియు ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఖాదీ ఉత్సవం – 2023 ను నేటి అక్టోబర్ 30 నుండి వచ్చే నెల నవంబర్ 8 వ తేదీ వరకు నిర్వహించబడుతున్న కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, మేయర్, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, సీఈవో ఖాదీ బోర్డు మంగళగిరి విజయ రాఘవ నాయక్ తదితరులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఖాదీ ఫర్ నేషన్.. ఖాదీ ఫర్ ఫ్యాషన్ నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసిన నేతన్నలకు ఆహ్వానం పలుకుతూ, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, అందులో పిఎంఈజిపి పథకం ద్వారా బ్యాంకుల నుండి లోన్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నేతన్నలకు 50 సం. పై బడిన వారికి చేనేత పెన్షన్ అందించడం జరుగుతోందని, నేతన్న నేస్తం కింద అర్హులైన నేతన్నలకు సంవత్సరానికి 24 వేల రూపాయలు ఆర్థిక సాయం అందచేయడం జరుగుతోందని, వారికి స్కిల్ ట్రైనింగ్ పెంపొందించే చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రాడక్ట్ కింద మన జిల్లాలో వీవింగ్ ను ఎంపిక చేయడం జరిగిందనీ, జిల్లాలో నేతలో దాదాపు రెండు మూడు వందల సంవత్సరాల అనుభవం కలిగిన మండలాలు చాలా ఉన్నాయని, అందులో మన జిల్లాలో వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రాడక్ట్ కింద వెంకటగిరి చీరలు ఎంపిక జరిగిందనీ, జిల్లాలో మంచి పనితనం గల నేతన్నలు ఉన్నారని అన్నారు. జిల్లాలో నైపుణ్యం గల క్లస్టర్ లు నాలుగు ప్రాంతాల్లో చేనేత కు సంబంధించి శ్రీకాళహస్తి కలంకారీ, వెంకటగిరి, తిరుపతి, నారాయణ వనం లో ఏర్పాటు చేసుకుంటున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులతో త్వరలో ఏర్పాటు కాబోతున్నాయని అన్నారు. నేతన్నలకు వెన్ను దన్నుగా నిలవడానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నేతన్నలు ఒక వస్త్రం నేయాలంటే ఎంత కష్టం ఉంటుందనేది మనం చూస్తే వారి కష్టం మనకు తెలుస్తుందని, వివిధ జిల్లాల చేనేత కార్మికుల ఉత్పత్తులు, హస్తకళల ఉత్పత్తులను తిరుపతి జిల్లా వాసులు సందర్శించి, కొనుగోలు చేసి నేతన్నలకు, హస్త కళాకారులకు వెన్నుదన్నుగా నిలిచి వారి ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ కల్పించాలి అని తెలిపారు .మేయర్ మాట్లాడుతూ మన జగనన్న ప్రభుత్వంలో నేతన్నల కు ఎంతో మేలు చేకూరుతోందని, ఖాదీ వస్త్రాలను మనం అందరం వాడి చేనేతను ప్రోత్సహించాలని అన్నారు. ఈ చేనేత ఎగ్జిబిషన్ మంచి కార్యక్రమం అని తెలిపారు.వీరికి ముందు సీఈఓ ఏపీ ఖాదీ బోర్డు వారు మాట్లాడుతూ ఖాది వస్త్రాలు ఎండాకాలం, చలికాలంలో కూడా వినియోగించుకునేలా ఉపయోగపడతాయని, చేనేత ఉత్పత్తుల వాడకం ద్వారా చేనేతలను మనం ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఖాదీ అధికారి వెంకట్ రామ్, ఏపీ కెవిఐబి అధికారులు రమేష్ బాబు, ఖాదర్, రవి కుమార్, సాయి ప్రసాద్ వరప్రసాద్, రామలింగా రెడ్డి, కె వి ఐ సి అధికారులు కోటిరెడ్డి, మూర్తి కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



